# నిన్న పెళ్ళి

## ఉత్పల వరదరాజు

పైకి మా నాన్న యేమీ అనకపోయినా, లోలోపల యేదో మథన పడుతున్నట్లు అనిపించింది.

ఒక రోజు నేను యింట్లోకి వస్తుండగా నౌకరుతో "ఏరా వెంకాయ్! ప్రేమించటం తప్పు అని నేను అనను. కాని అందులో తనేమిటి? తన జీవితం యేమిటి అన్న ముందు చూపు వుండాలి. వాళ్ళు చూస్తే అంతగా స్థితిమంతులు- కానట్టుంది. పిల్ల సౌందర్య రాశే కాని మనకూ కాస్త అంతస్తు వుంది గదా" అంటున్నాడు

ఆయన భావం నాకు అర్థమయింది. ఆ సంభాషణ ముగిశాక నేను యింట్లోకి వచ్చాను. యీ విషయంపై మా నాన్న తిరిగి ప్రస్తావించలేదు. వాస్తవానికి మామూలు సందర్భాలలో ఆడవాళ్ళు కనపరిచే హావభావాలు, సిగ్గుతో ముఖం కందిపోవటం, అనవసరంగా పైట సవరించుకోవటం లాంటి గమ్మత్తులు అలా చేయటం నాకు కనిపించలేదు. స్వచ్ఛమయిన మల్లెపువ్వు లాంటి మాధవి. పొందిక, నిదానం.... గుడ్ గర్ల్.

ఒక రోజు మా నాన్న మాధవిని, ఆమె తల్లి శమంతను బంగళా అంతా తిప్పి చూపించాడు. మా నాన్న ముచ్చటపడే





## జీవితం



గడిచింది నిన్న
నడుస్తున్నది నేడు
ముందున్నది భవితవ్యం!
యీ మూడింటితో
ముడి వడింది జీవితం
ఆశ నిరాశల జీవనం!
అంతులేని సంద్రపు పయనం!
నావికుడిలా సాగించాలి జీవనయానం!

—కంకటి శంకర్‌రావు

చిత్రాలను, పూల మొక్కల్ని, అభిరుచుల్ని మాధవి ప్రశంసించింది.

మా నాన్న ధోరణి వింతగా అనిపించింది.

పదే పదే శమంతతో మాట్లాడడం కనిపించింది. ఆమెకు, తనకు యేదో సన్నిహిత సంబంధం వున్నట్టు ఫీలవటం, ఆమె విషయంలో క్యూరియాసిటీ చూపించటం నాకు యిబ్బందిగా వుంది

ఒక రోజు "కిరణ్" పిలిచాడు మా నాన్న.

ఆఫీసు ఫైలు చూసుకుంటూ తలెత్తి "ఏం నాన్నా" అన్నాను సౌమ్యంగా. ఎదురుగా కూర్చుంటూ, ఏదో చెప్పటానికి బిడియ పడుతున్నట్టున్నాడు.

"ఏమిటి డాడి?" ఆఫీసు ఫైలు మూసి ఆయన ముఖంలోకి చూశాను.

"మాధవిని ప్రేమించావా?" ఆయన ప్రశ్న.

నేను షాక్ అయ్యాను. వూహించని ప్రశ్న యిది.

"ఎందుకలా అనుకున్నారు? అనవసరంగా మీ రేదో వూహించు కున్నట్టున్నారు. ఆ అమ్మాయి ఒక మంచి స్నేహితురాలు అంత వరకే, ప్రేమ కాదు. యిప్పట్లో నేను పెళ్లి చేసుకోవాలని కూడా అనుకోవటం లేదు" అన్నాను.

ఆయన ముఖం వికసించటం స్పష్టంగా కనిపించింది.

నవ్వుతూ వెళ్లిపోయారు.

నేను ఆలోచనలో పడ్డాను. యీయన ఉద్దేశం ఏమయి వుంటుంది? ఎందుకు

## నాన్న పెళ్లి

యిలా అడిగినట్టు? శమంతతో సంబంధం కల్పించు కుంటున్నాడా?

వూహించటానికి చిరాకుగా వుంది. మా నాన్న ప్రవర్తన కంటె శమంత విషయంలో తీవ్రమయిన అసహ్యం కలిగింది. పెళ్లీడుకు వచ్చిన కూతురు వుంటే శమంతకు యిదేంపని. యీ వయసులో అక్రమ సంబంధమా?

శమంతను మందలిస్తే....!

ఏమని మందలించాలి?

పోని మా నాన్ననే అడిగివేస్తే

సమాధానం ఎలా వుంటుంది?

ఒక రోజు వుదయం మాధవి వచ్చింది

"గుడ్ మార్నింగ్"

"గుడ్ మార్నింగ్... కూర్చో మాధవి" అన్నాను.

ఆమెలో యేవిధ మయిన మార్పు లేదు. అప్పుడు ఎలా వుందో, యిప్పుడూ అలాగే వుంది.

"ఏమిటీ యిలా వచ్చావ్?"

"యీ వేళ మా యింటికి పెళ్లి చూపులకు పెళ్లి వారు వస్తున్నారు."

"ఎవరికి పెళ్లి?"

పక పక నవ్వింది "మా అమ్మకి అనుకున్నారా? నాకే.... మీరు తప్పక రావాలి... మీ డాడి వస్తారనుకో" అంది.

—అంటే మాధవికి కూడా యీ విషయం తెలుసు అన్నమాట... ఛీ....ఛీ.... ఎందుకో నా చుట్టూ వున్న మనుష్యులంటే నాకు అసహ్యం కలిగింది.

మాధవి యింటికి పెళ్లి వారొచ్చారు.

మాటల సందర్భంలో పెళ్లి చూపులకి వచ్చిన వారిలో ఒకరు నన్ను "మాధవి మీ కేమవుతుంది?" అడిగాడు.

"దూరపు బంధువు... సోదరి అవుతుం దన్నాను"

పెళ్లి కొడుకు అందంగా వున్నాడు. మాధవికి తగిన వాడు అనుకున్నాను. మాధవి క్కూడా అతను నచ్చాడు.

లాంఛనాల విషయంలో మా నాన్న స్వంతంగా తన యిష్ట ప్రకారం చెప్పాడు. అంతే కాదు, మాధవి తన కూతురని, ఆ యింటి బాధ్యత తనదే నని స్పష్టంగా చెప్పాడు.

నా తలలో నరాలన్నీ చిక్కడి పోయాయి.

యిక అక్కడ నిలబడ లేక వచ్చేశాను.

ఒక గంట తరువాత మా నాన్న నా గదిలోకి వచ్చాడు.

"కిరణ్. . ఉగాది నాడు కావాలని చేదు తింటాం. సైన్స్ రీత్య ఆరోగ్యం కోసం, మరొకటి పండుగ సంబరం."

నేను ఆయన ముఖంలోకి చూశాను.

ఆయన తల దించుకున్నాడు.

"బ్లైండ్ సెంటి మెంట్స్, సమాజం కోసమో, సాంప్రదాయం కోసమో ఏర్పరచు కోవటం జరుగుతుంది. కాని మనసుకు ఆనందాన్ని యిచ్చే కొన్ని సెంటి మెంట్స్‌ను అతిక్రమించవలసి వుంటుంది.... పెళ్లి అయితే నీవు ఒక యింటి వాడివవుతావ్, నేను మిగిలి పోతాను. మాధవి ఒక యింటిలో యిల్లాలవుతుంది కాబట్టి శమంత మిగిలి పోతుంది.... మేము మంచి స్నేహితులుగా ఒకే యింటిలో వుండాలను కుంటున్నాము. శమంతకు నాకు శరీర వాంఛలు లేవు.... యీ వయసులో హాస్యాస్పదం కూడా. మాకు ఆ లంబన కావాలి. అందుకే..." యింకా చెప్ప లేక పోతున్నాను.

నేను నవ్వాను. ఆయన ఆవేదన అర్థం చేసుకో గలను. ఆలోచించ గలను. "విష్ యు బెస్ట్ ఆఫ్ లక్ డాడి" అన్నాను.